పరిశ్రమలు – ముఖ్య కేంద్రాలు

ఇనుము, ఉక్కు: జంషెడ్‌పూర్, బొకారో, భిలాయ్, దుర్గాపూర్, బర్న్‌పూర్, రూర్కెలా, భద్రావతి, సేలం, విశాఖపట్నం, తొరంగల్.

సిమెంట్: కట్ని, సాత్నా, లఖేరి, పోర్‌బందర్, గుల్బర్గా, బసంత్‌నగర్, మంచిర్యాల, యర్రగుంట్ల, మధు కరణి.

నూలు వస్త్రాలు: ముంబై, నాసిక్, జల్‌గావ్, షోలాపూర్, ఎయిత్‌మాల్, అహ్మదాబాద్, వడోదరా, రాజ్‌కోట్, మధురై, సేలం, కోయంబత్తూరు, మోడినగర్, ఆగ్రా, కాన్పూర్, భిల్వారా.

ఉన్ని వస్త్రాలు: శ్రీనగర్, చురు, లూథియానా, జైపూర్, ముంబై.

జనపనార: రిస్రా, నైహతి, ఫోర్ట్ గ్లాస్టర్, సెరామ్‌పూర్, ధుబ్రి, కతిహార్, నెల్లిమర్ల, ఏలూరు.

కాగితం: నేపానగర్, హోషంగాబాద్, టిటాగుడ్, విక్రోలి, బల్లార్‌పూర్, దండేలి, బెళగొళ, రాజమండ్రి, భద్రాచలం (సారపాక)

పెట్రోరసాయనాలు: వడోదర, జామ్‌నగర్, మనాలి (చెన్నై), విశాఖ పట్నం, బోన్‌గాయిగావ్, హాల్దియా

1. ఆంధ్రప్రదేశ్‌లోని కింది రహదారి 'స్వర్ణచతు ర్భుజి'లో భాగం?

ఎ) హైద్రాబాద్–కర్నూలు బి) హైద్రాబాద్–నాగపూర్

సి) హైద్రాబాద్–విజయవాడ డి) తడ–ఇచ్ఛాపురం

సమాధానం : డి

తడ–ఇచ్ఛాపురం మార్గం ఐదో నంబర్ జాతీయ రహదారి (చెన్నై–కలకత్తా)లో భాగం. స్వర్ణచతుర్భుజి నాలుగు ప్రధాన మెట్రోపాలిటన్ నగరాలైన ఢిల్లీ, ముంబై, చెన్నై, కోల్‌కతాలను కలిపే జాతీయ రహదారుల మార్గం. ఉత్తర–దక్షిణ, తూర్పు–పశ్చిమ కారిడార్లు, స్వర్ణ చతుర్భుజి NHDPలో భాగం. ఉత్తర–దక్షిణ కారిడార్ శ్రీనగర్ – కన్యాకుమారిలను, తూర్పు–పశ్చిమ కారిడార్ పోర్‌బందర్–సిల్చేర్‌లను కలుపుతోంది.

2. భారతదేశంలోని మొత్తం రహదారి వ్యవస్థ పొడవులో జాతీయ రహదార్ల వాటా ఎంత?

ఎ) 1 శాతం బి) 2 శాతం

సి) 5 శాతం డి) 10 శాతం

సమాధానం : బి

భారతదేశంలో జాతీయ రహదార్ల పొడవు సుమారుగా 65,000 కి.మీ. మొత్తం రహదారి వ్యవస్థలో ఇది కేవలం 2 శాతం మాత్రమే. కానీ రహదారుల భాగంలో జాతీయ రహదారుల వాటా సుమారుగా 60 శాతం. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ నుంచి వెళ్లే జాతీయ రహదార్లను జాగ్రత్తగా పరిశీలించి గుర్తుంచుకోవాలి.

3. భారతదేశంలో కింద సూచించిన ఏ జలమార్గాన్ని జాతీయ జలమార్గంగా గుర్తించారు?

ఎ) అలహాబాద్–హాల్దియా బి) కొల్లమ్–కొట్టాపురం

సి) చర్ల–రాజమండ్రి డి) పైవన్నీ

సమాధానం : డి

4. భారతదేశంలో కింది ప్రధాన రేవు పట్టణాన్ని 'వేలాతరంగరేవు పట్టణం'(Tidal port) గా పిలుస్తారు?

ఎ) కాండ్లా బి) కొచ్చిన్ సి) తుటికార్న్ డి) పారదీప్

సమాధానం : ఎ

గుజరాత్ తీరంలోని కాండ్లా రేవు పట్టణం క్రీక్ (తీరకయ్య) వద్ద ఉంది. ఈ కయ్య ద్వారా వేలాతరంగాలు తీరాన్ని తాకుతూ రేవులో పూడిక లేకుండా చేస్తాయి. ఈ సహజసిద్ధ క్షాళనాప్రక్రియ కారణంగా 'కాండ్లా'ను వేలాతరంగ రేవుపట్టణంగా పిలుస్తారు.

ముఖ్యాంశాలు

ఖనిజాలు	ముఖ్య గనుల కేంద్రాలు
ఇనుము	బైలదిల్లా, గుర్‌మహాసాని, నవముండి, దొనిమలై
రాగి	ఖేత్రి, మలాజ్‌ఖండ్, రక్కా
జింక్	దరీబా
సీసం	జావార్
బొగ్గు	ఝరియా, రాణిగంజ్, బొకారో, గిర్డి, టాల్చేర్, బలార్షా.
యురేనియం	జాడుగుడా
బంగారం	హట్టి
వజ్రాలు	పన్నా
బాక్సైట్	కోరాపుట్, మింజిమల్లి.
రాతిఉప్పు	మండి
సముద్రపు ఉప్పు	మిథాపూర్
చమురు	ముంబై హై, బేసిన్, గాంధార్, వాస్నా, లూనెజ్ బేసిన్, నహర్‌కతియా, రుద్రసాగర్, దిగ్బాయి, రవ్వ, నరసాపురం, నారిమన్నం.